

## భారతదేశం స్వాతంత్ర్యం సాధించడంలో..

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 16 నవంబరు 2024 పేజీలు 8

# గిరిజనుల గొప్ప సహకారం ఉంది

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- అత్యంత ఘనంగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్లో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శుక్రవారం ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, కార్యక్రమ జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన ఆదివాసి నాయకులు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ 6900 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను గిరిజన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని, గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించిందని, దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. యువరాజును రాముడిని చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం అని చెప్పారు. భారతదేశ సంస్కృతి, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను

మిగతా 2లో



# గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఈనెల 17, 18 తేదీల లో జరగనున్న గ్రూప్-3 పరీక్షలను పకడిబందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేసిన 25 పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతూ వెలుతురు, ఫర్నిచర్, ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని తెలిపారు. 17 వ తేదీన 2 సెషన్లు, 18న ఒక సెషన్ ఉంటాయని, పరీక్ష కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియారాలు, మొబైల్ లకు అనుమతి ఉండదని, అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఆర్.టి.సి. అధికారులు సమయానుసారంగా బస్సులు నడిపించాలని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అభ్యర్థులను మొదటి పేపర్ కు ఈ నెల 17వ తేదీన ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, రెండవ పేపర్ మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు 9.30 గంటలకు గేటు మూసివేయడం జరుగుతుందని, పరీక్ష సాగుతున్న సమయంలో ప్రతి అరగంటకు ఒకసారి షార్ట్ బెల్, పరీక్ష ముగిసే 5 నిమిషాల ముందు షార్ట్ బెల్, పరీక్ష ముగిసే సమయానికి లాంగ్ బెల్ మోగిస్తారని తెలిపారు. 18వ తేదీన ఒక పేపర్ ఉంటుందని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, ఈ పేపర్ కు మొదటి రోజు ఉదయం పేపర్ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. 9.30 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ సమయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట ఎలాంటి ఎలెక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియారాలు, మొబైల్‌లు తీసుకురాకూడదని తెలిపారు.



## ఘనంగా కార్తీక పౌర్ణమి

# లక్ష దీపోత్సవం



- కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం
- మహారుద్రుడికి రుద్రాభిషేకం 20వేల బిల్వ పుష్పార్చనలు
- పౌర్ణమి వెన్నెల వెలుగుల్లో భక్తులు వెలిగించిన దివ్వెల కాంతులు
- శివ పంచాక్షరి నామస్మరణతో పరవశించిన మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి దంపతులు

**కొత్తకోట మేజర్ న్యూస్ :** కార్తీక మాసం దీపం వెలుతురు కోసం ఈ సృష్టిలోని అనేక చరాచర జీవులు ఎదురుచూస్తాయని కోట్ల ఆంజనేయ స్వామి అర్చకులు రామారావు అన్నారు. ఆధ్యాత్మికంగా ప్రతి పౌర్ణమికి విశిష్ట ప్రాధాన్యం ఉంటుందని అందులోనూ కృత్తిక నక్షత్రం కలిగిన్న మాస పౌర్ణమిని కార్తీకమాసంగా పేర్కొంటారన్నారు. మహా మండలం శివదీక్ష తీసుకున్న కోట్ల ఆంజనేయ శివ భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు ముక్కులవాడైన విఘ్నేశ్వరునికి ఆదిదేవుడైన రామలింగేశ్వర స్వామికి శివదీక్ష స్వాములు భక్తజనులతో కలసి పంచామృతాలతో మహా రుద్రాభిషేకం

మిగతా 2లో



## మిడ్జిల్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో వ్యాపార సంఘ సభ్యునికి రూ.5000/-ఆర్థిక సహాయం అందజేత



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వ్యాపార సంఘం సభ్యుడు అయినా వై.శ్రీనివాసులు టైలర్ తండ్రి (భీమయ్య) చనిపోవడం జరిగినది. మిడ్జిల్ వ్యాపార సంఘం సహాయ నిధి నుండి రూ. 5000 /-రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈసందర్భంగా సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ మాట్లాడుతూ వ్యాపారాల్లో నే కాదు బాధలోనూ ఎప్పుడు తోడుగా మీకు అండగా ఉంటుంది. వ్యాపారస్థులు అందరూ సంఘం అభివృద్ధి కి తోడ్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గంజి శేఖర్, భాస్కరాచారి, అధ్యక్షుడు గంజి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏఎస్ హార్డ్వేర్ జహంగీర్, ఉపాధ్యక్షుడు వై శ్రీనివాసులు శ్రీరామ మొబైల్స్, జాయింట్ సెక్రెటరీ యండి.నిరంజన్ ,కోశాధికారి బస బాల్ నారాయణ, ప్రచార కార్యదర్శులు బరిగెల శ్రీనివాసులు, మామిడిమాడ శ్రీనివాసులు, ఉప్పరి రామకృష్ణ, కమ్మరి భాస్కరాచారి, బొర్రా రామకృష్ణ, జహీర్, బైక్ మెకానిక్ మల్లేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తిమ్మాయపల్లిలో ఉచిత వైద్య శిబిరం

- శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 30 మంది డాక్టర్లు రాక
- ఈఅవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామంలో నేడు శనివారం శ్రీ సత్య సాయి సేవా సమితి మహబూబ్‌నగర్, ఆధ్వర్యంలో, ఎస్విఎస్ హాస్పిటల్ మహబూబ్ నగర్ సహకారంతో ఉచితమేగా వైద్య శిబిరం 30 మంది వైద్య నిపుణుల పర్యవేక్షణలో,జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, గైనకాలజీ, కంటి సంబంధిత వ్యాధులు,చర్మ వ్యాధులు, డెంటల్, ఆర్థోపెటిక్, చిన్న పిల్లలలో వచ్చే వ్యాధులకు, నిష్ణాతులైన వైద్య నిపుణుల చేత పరీక్షలు మందులు సూచనలు ఇవ్వబడును ఈచక్కటి అవకాశాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాయపల్లి గ్రామ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు తెలిపారు.

## ఆరు గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గ ప్రసాద్



**చారకొండ, మేజర్ న్యూస్ :** ఆరు గ్యారంటిల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలం అయ్యిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు గజ్జ వెంకటయ్యగౌడ్ అధ్యక్షతన మండల వర్క్ షాప్ సమావేశం ఏర్పాటు చేయడం జరిం గింది. ఈసమావేశానికి మండల సంస్థగత ఎన్నికల ఇంచార్జి. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరి జానకి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గప్రసాద్ లు హజరై మాట్లాడారు. ప్రతి బూత్ లో అన్ని వర్గాల ప్రజలను పార్టీలో సభ్యత్వం చేయించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రాబోయో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలో అన్ని గ్రామాల్లో సభ్యత్వం వేగవంతం చేయాలని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముగిళ్ళ కన్న, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ చంద్రారెడ్డి బిజెపి నాయకులు ఏ రవి నాయక్, శ్రీకాంత్, రఘు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో "సదర్ ఉత్సవ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

## - అఖిల భారత యాదవ రాష్ట్ర కౌన్సిలర్ రఘువీర్ యాదవ్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ రాష్ట్ర కౌన్సిలర్ రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నారాయణపేట జిల్లాకేంద్రంలో సోమవారం రోజున ప్రభుత్వ సహకారంతో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో "సదర్ఉత్సవ సమ్మేళం" జరుగుతున్న సందర్భంగా ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ పార్లమెంట్ మెంబర్ డికె అరుణ స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా మాజీ డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ స్నిగ్ధ పట్నాయక్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఇతర జిల్లా స్థాయి అధికారులు అతిథులుగా హాజరవుతున్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సదరు ఉత్సవాన్ని ప్రభుత్వ పండుగ జరుపుకోవాలని జీవో విడుదల చేయడం ద్వారా యాదవుల పట్ల అభిమానం చూయించినందుకుగాను అఖిల భారత యాదవ మహాసభ ముఖ్యమంత్రి తో పాటు సంబంధిత క్యాబినెట్ మంత్రులకు జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని యాదవకుల హాజరైదున్న ఎద్దుల పండుగ అయిన సదర్ పండుగను పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న సందర్భంగా అందరికీ ఇదే ఆహ్వానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిరుపతి యాదవ్.డి సి సి ఓ బి సి సెల్ చైర్మన్ గొల్ల కృష్ణయ్య యాదవ్. బీజేవైఎం యువ నాయకులు రాజేష్ యాదవ్.మహాసభ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాల్ యాదవ్.చిన్నయ్య యాదవ్. యువ నాయకులు చెన్నకేశవులు.జెసిబి నాగులు యాదవ్.మండల ఓబీసీ వైస్ చైర్మన్ రాజు యాదవ్.విజయ యాదవ్.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వనం కోసం అడవిలోకి



**కోయిలకొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వనం కోసం అడవికి బయలుదేరి అడవిలోనీ వివిధ పుష్పాలు తో పాటు పండ్లు ఫలాలను తీసుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరమ్మను యువకులు తోపాటు గ్రామ పెద్దలు పూజలు నిర్వహించారు. గ్రామంలో ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం అడవిలో దొరికే వివిధ రకాల పండ్లు కూరగాయలు ఆకులు అలములు తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి నుండి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని కొలిచారు.

## లక్ష దీపోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

20వేల బిల్వ పుష్పార్చనలు చేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి దంపతులు పాల్గొన్నారు. అర్చకుల శివఅష్టోత్తర శతనామావళి మంత్రోచ్ఛరణతో జరిగిన పూజా కార్యక్రమం భక్తి భావంతో భక్తజనుల మనసులు పులకింపజేశాయి. మొట్టమొదటి గ్రామ రక్షకుడైన కోట్ల ఆంజనేయ స్వామికి అభిషేక అనంతరం భక్తులు ఆకులతో అర్చనలు చేస్తూ పూలతో అలంకరించి పూజలు చేసి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అగ్నికి ప్రతిరూపంగా ఆలయంలో భక్తులు దీపాలు వెలిగిస్తూ కార్తీక పౌర్ణమి దీపోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు రామారావు మాట్లాడుతూ పూర్వం రోజుల్లో పూజా కార్యక్రమం అనంతరం భక్తులు యువతీ యువకులు కార్తీక పౌర్ణమి వెన్నెల వెలుగుల్లో ఆటలు ఆడి పాటలు పాడే వారన్ని , ఆటపాటలు ముగిసిన పిదప కాచిన పాలు కార్తీక పౌర్ణమి చంద్రుని తాకిన పాలను సేవించే వారని తెలిపారు. కార్తీక పౌర్ణమి వెన్నెల కిరణాల్లో చంద్రుడు అమృతాన్ని వర్షిస్తాడు కావున ఆరుబయట పండు వెన్నెల కిరణాలో పాలు కాచి అమ్మవారికి నివేదన చేసి లలిత నామ స్తోత్రం పారాయణం చేస్తే మంకీ ఫలితం లభిస్తుందని పెద్దల విశ్వాసంగా పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్ని.. ఈ సమయంలో శ్రీ మహా విష్ణువు యోగ నిద్ర నుంచి మేల్కొంటాడని పురాణాల ద్వారా తెలుస్తుందని తెలిపారు. పురాణాల ప్రకారం ఈ పవిత్రమైన రోజున పరమేశ్వరుడు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని మట్టుబెట్టాడని.. అందుకే ఈ పూర్ణిమను త్రిపురి పూర్ణిమ అని పిలుస్తారఅన్నారు. కార్తీక మాసంలో గంగానదిలో పవిత్ర స్నానం చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని చాలా మంది నమ్ముతారని తెలిపారు. ఈ పవిత్రమైన రోజున శివయ్యకు ప్రత్యేక పూజలు చేసి సంధ్యా సమయంలో తులసి చెట్టు, రావి చెట్టు, శివయ్య సన్నిధి ఆలయ పరిశ్రమలు దీపారాధన చేయాలన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులు స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించే తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహా మండల శివదీక్ష శివ స్వాములు చికెన్ సెంటర్ శేఖర్ రెడ్డి, దాసరి సురేష్, దాసరి శివ, సురేష్ రెడ్డి, శ్రీధర్, రాజు, అయ్యప్ప దీక్ష స్వీకరించిన స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, మందడి సుదర్శన్, శివ, యాదయ్య, మహిళలు, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల గొప్ప సహకారం ఉంది

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థికంగా, విద్యా పరంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ






సజీవంగా ఉంచిందన్నారు. అంతకుముందు నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొమురం భీమ్, బిర్సా ముండా, రాంజీ గోండు ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఆదివాసీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు నిర్వహించి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, దుస్తులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సారథి సంస్కృతిక శాఖ కళాకారులు గిరిజన నాయకుల త్యాగాలపై పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది, గిరిజనులు ఆయా గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
## - బీజేపీ మండల ఇంచార్జ్ గంధం ప్రవీణ్ కుమార్



**రేవల్లి మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య శుక్రవారం మండల బీజేపీ కార్యచరణ, నిర్వహణ అంశం పై మండల కేంద్రం రేవల్లిలో మండల బీజేపీ అధ్యక్షుడు మాచర్ల అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు, మండల ఇంచార్జ్ అయినా గంధం ప్రవీణ్ కుమార్ హాజరు అయ్యారు.ఆయన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక బీజేపీ కార్యకర్త పని చెయ్యాలని, దానికి మండలంలో పలు గ్రామాలలో నిర్వహించిన బీజేపీ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంను ఉపయోగించుకోవాలని, దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పరిపూర్ణ చారి, మండల ఉపాధ్యక్షుడు రాము, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు జమ్ములు, సైదులు, కరుణాకర్ రెడ్డి, తిరుపతి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు కల్వకుర్తిలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తున్నట్లు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కల్వకుర్తి పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో అఖిలభారత సహకార సంఘం వారోత్సవాలలో భాగంగా వ్యాపారవేత్తలు- ఉపాధి-నైపుణ్యాలకు సంబంధించిన సమావేశంలో పాల్గొంటారని తెలిపారు, అదేవిధంగా 12.30 నిమిషాలకు రఘుపతిపేట, 2:30 నిమిషాలకు జీడిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బీసి వసతి గృహ విద్యార్థులకు క్రీడలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమిషనర్ బిసి వెల్ఫేర్ ఆదేశానుసారం జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు నాగర్ కర్నూల్ జిల్లాలోని 28 వసతి గృహల విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. సహాయ వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీరామ్ పర్యవేక్షణలో క్రీడా పోటీలు జరిగాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ 100 మీటర్ల పరుగు పందెం పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, వసతి గృహాల అధికారులు, సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవానీ మందిర్‌లో కార్తీక పౌర్ణమి పూజలుఅన్నదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ అంబాభవానీ ఆలయంలో శుక్రవారం ఎస్ ఎస్ కే.సమాజ్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమిసందర్భంగా మహిళలు, భక్తులు అమ్మవారికి విశేష పూజ లు నిర్వహించి కార్తీకదీపాలను వెలిగించారు. అంతకు ముందు అమ్మవారికి అభిషేకం, అర్చన ,ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో సమాజ్ పెద్దలు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

## - అభివృద్ధిలో గిరిజనులు ముందుండాలి - ఎంపీడీవో శ్రీనివాసులు





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామ తాండలో శుక్రవారం బిర్సా ముండా జయంతిని గిరిజన ఆత్మగౌరవ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా నర్వ ఎంపిడివో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విప్లవ వీరుడు స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతిని ప్రతి ఏటా జరుపుకోవడం శుభ పరిమాణం మరియు ఆయన చేసిన సేవలు త్యాగాల గురించి వివరించారు.ప్రతి పిఈఎస్ఏ మరియు పిఆర్ఏ గ్రామాల్లో అవగాహన.శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గిరిజనులు ఆరోగ్య పరంగా ఏ సమస్యలు ఉన్నా మీ గ్రామ ఏఎన్ఎం.ఆశావర్కర్ కు తెలపాలని అలాగే గర్భిణీ స్త్రీలు ఉంటే నర్వ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు చేయించుకోవాలని తెలిపారు.వైద్యులు డాక్టర్ కేశవులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని సూచించారు. విద్య.వైద్యం మరియు గిరిజనులు ఆర్థికంగా ఎదుగాలని కోరారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రతి స్కీమును వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం పెద్దలు గోపీనాయక్ మణిక్యమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాఘవేందర్. పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. డాక్టర్ కేశవులు. ఏబీపీ కోర్డినేటర్ బాలాజీ. ఏఎన్ఎం. అంగన్వాడీ. ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలంలోని కందేన్ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు హడక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్న ,స్వర్గీయ ఎన్టీఆర్ పై అభిమానం ఉన్న నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వము తీసుకోవాలని పిలుపునిచ్చారు .యావత్ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని అటువంటి పార్టీలో నేను ఉన్నా అంటే అది నా అదృష్టంగా భావిస్తున్నన్నారు. తెలంగాణ గడ్డపై పుట్టిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీని తెలంగాణలో పూర్వ వైభవం తీసుకురావడానికి తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరుకుంటున్న అన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది సభ్యత్వ రుసుము రెండు సంవత్సరాల కు 100 రూపాయలు.సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఏదైనా జరిగి ప్రమాదం జరిగిన ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా కార్యకర్త చనిపోతే అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తెలియజేయడం జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారము కావాలన్నా ఒక్క తెలుగుదేశం పార్టీ నుండి సాధ్యపడుతుంది,గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఇటువంటి పార్టీని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నా అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు హడక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ ,అశప్ప ,అంజిలప్ప ,శివకుమార్ అంజప్ప ,గంగమ్మ ,అంజి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో స్టే నో,రికార్డు అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవాదికార సంస్థ నారాయణపేట లో స్టెనో/ టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో /టైపిస్ట్ 1 (జనరల్), రికార్డ్ అసిస్టెంట్ 1 పోస్ట్ (జనరల్), డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా భర్తీకి అభ్యర్థులు రిజిస్టర్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా ఈ నెల 30 సాయంత్రం 5 గంటలలోగా చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు ప్రాంగణం నారాయణపేట కార్యాలయంకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. స్టెనో/టైపిస్ట్ పోస్టు యుజిసి గుర్తింపు పొందిన ఏదేని డిగ్రీ, మరియు 120 %ష.జూ.ఎ% వేగంతో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణులై ఉండాలి. ఇంగ్లీష్ షార్ట్‌హ్యాండ్ హయ్యర్ గ్రేడ్‌లో అందుబాటులో లేకుంటే, ఇంగ్లీషులో షార్ట్‌హ్యాండ్ లోయర్ గ్రెడ్ పరిగణించబడుతుంది.ఆంగ్లంలో హయ్యర్ గ్రేడ్‌లో టైప్‌రైటింగ్‌లో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి (45 డబ్లు పి ఎం వేగంతో), అందుబాటులో లేకుంటే ఆంగ్లంలో టైప్‌రైటింగ్ హైయర్ గ్రేడ్ ఆంగ్లంలో టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ పరిగణించబడుతుందనీ తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్ లో పరిజ్ఞానం లేదా అర్హత కలిగి ఉండాలన్నారు. రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు స్టేట్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహించే ఎస్.ఎస్.సి పాస్ అయి ఉండాలని లేదా ఉన్నత విద్య, టెక్నికల్ అర్హతలు ఉంటే ఒరిజినల్ సర్టిఫికెట్ దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థులు 18 సంవత్సరంలు పూర్తి అయి సెప్టెంబర్ ఒకటి 2024 నాటికి 34 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. ఎస్సి, ఎస్ టి, బిసి, ఈ డబ్ల్యూ ఎస్లకు 5 సంవత్సరాల సడలింపు, వికలాంగులకు 10 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ మెను తెలంగాణ స్టేట్ అండ్ సబర్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో ఓ.సి, బి.సి. అభ్యర్థులు 800 రూపాయలు డిడి, ఎస్సి, ఎస్ టి అభ్యర్థులు 400 రూపాయలు డి.డి రూపంలో "ది సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, నారాయణపేట" పేరున చెల్లించాలని అన్నారు. అభ్యర్థులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ టైపిస్ట్ /స్టెనో గ్రాఫర్ పోస్ట్ కు నిర్వహించి ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు, రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు రాత పరీక్ష, ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు పూర్తి వివరాలకు జిల్లా కోర్టు వెబ్‌సైట్ (%ష్ట్రజా:/ వఙశీబతీం.స్త్రశీజ.ఱఅ/ చీూతీూఖఱఅజూవ్%) ద్వారా తెలియజేయబడుతుంది జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు.

# మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు







**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ స్థానిక మాంటిస్సోరి పాఠశాలల వ్యవస్థాపకురాలు కళ్యాణమ్మ జన్మదినోత్సవం మరియు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చక్కని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమం విద్యార్థుల చక్కని గీతాలాపన,సంప్రదాయ నృత్యాలు,వివిధ నాటక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి.నాగలక్ష్మి మాట్లాడుతూ "విద్యార్థుల క్రమశిక్షణే దేశ పురోగతికి మార్గం" కాబట్టి స్వేచ్ఛగా బాలలు విద్య నేర్చుకుంటేనే సమసమాజ అభివృద్ధి చెందుతుందని అన్నారు.అలాగే శ్రీమతి కళ్యాణమ్మ "గుడులు ఎంత పవిత్రమైనవో ఉన్నతమైనవో,బడులు అంతే శ్రేష్టమైనవి అని అనేవారని గుర్తుచేసుకున్నారు. మరియు పిల్లలు ఎవరితో ఎలా ప్రవర్తించాలి. ఇంట్లో,సమాజంలో ఎలా ఉండాలి అన్న విషయాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు, హిందీ,ఇంగ్లీష్ భాషల్లో బాలల దినోత్సవం ప్రాధాన్యతను మరియు శ్రీ నెహ్రూ జీవిత విశేషాల గురించి ఎంతో చక్కగా తమ ఉపన్యాసాలతో వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇతర సిబ్బందిని పాఠశాల డైరెక్టర్ కె.రవిప్రకాష్ అభినందించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
16 నవంబరు 2024

## పాలమూరు విశ్వవిద్యాలయ క్రాస్ కంట్రీ పురుషుల మహిళల జట్లు ప్రయాణం



**పాలమూరు, మేజర్‌న్యూస్:** ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు కర్ణాటకలోని మంగళూరు యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ క్రాస్ కంట్రీ పురుషుల మహిళల ఛాంపియన్షిప్ పార్టీలలో పాల్గొనుటకు శుక్రవారం పాల మూరు విశ్వవిద్యాలయ క్రాస్ కంట్రీ జట్టుకు ఎంపికైన పురుషుల మహిళల జట్లు బయలుదేరారు ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయ ఆవరణలో నిర్వహించిన ఫోటో కార్యక్రమానికి పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. కృష్ణయ్య, హాజరై క్రీడాకారులను ట్రాక్ సూట్స్ క్రీడల కిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా క్రీడాకారులు తన నైపుణ్యాలను కనబరిచి సౌత్ జోన్ పోటీలలో విజేతలుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయ వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ వై శ్రీనివాస్, పిడి. సత్య భాస్కర్, వెంకట్ రెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 11 నుండి 14 వరకు జడ్చర్ల బోయినపల్లి లో జరిగిన పదవ సోషల్ వెల్ఫేర్ జోనల్ స్థాయి బాలికల క్రీడల్లో మండల పరిధిలోని సంగబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికలు పాల్గొని, వివిధ క్రీడల్లో అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి 10 వ జోనల్ స్థాయి క్రీడల్లో 10 బంగారు పతకాలు, 8 వెండి పథకాలు, 9 కాంస్య పథకాలు, మెమొంటోస్, ప్రశంసా పత్రాలు సాధించి యంఈఓ మంజుల చేతుల మీదుగా బహుమతులను అందుకున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, కోచ్ విశ్రాంత పీఈటి బి.గోపాలం శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. 10వ జోనల్ స్థాయి గురుకులలా బాలికల వివిధ క్రీడల్లో సంగబండ గురుకుల పాఠశాల వారు పథకాలు, మెమొంటోళు సాధించిన క్రీడా కారిణులను ప్రిన్సిపల్ చంద్రకళ ,కోచ్ బి.గోపాలం పథకాలు సాధించిన క్రీడాకారిణులను అభినందించారు. పథకాలు సాధించిన క్రీడాకారిణులు కవిత ,విజయలక్ష్మి, ప్రగతి ,రోజా ,రాణి, వర్ష, మహేశ్వరి ,అనురాధ ,లక్ష్మి, భూమిక ,వైష్ణవి ,దేవి ,నందిని, మణికుమారి ,శివమణి, పూర్ణిమ, మొదలగువారు పథకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు ఈ కార్యక్రమంలో శారద,శ్రీలత, భాగ్యలక్ష్మి, నందిని, వేదవతి,భారతి, క్రీడాకారిణులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ అండర్ 14/17 బాక్సింగ్ బాల బాలికల జిల్లా జట్టుకు ఎంపిక



**మహబూబ్‌నగర్ క్రీడలు మేజర్ న్యూస్ :** నేడు మహబూబ్నగర్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక స్టేడియం మైదానంలో మహబూబ్నగర్ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ అండర్ 14, 17 జిల్లా జట్టుకు ఎంపికలు నిర్వహించినట్లు మహబూబ్నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శారద తెలిపారు. ఎంపికలకు ఉమ్మడి జిల్లా నుండి 50 నుండి 60 మంది క్రీడాకారులు హాజరైనట్లు పేర్కొన్నారు ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ జిల్లా బాక్సింగ్ సంఘం కార్యదర్శి నర్సింలు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలలో విజేతలు నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జగన్ మోహన్ గౌడ్, నిరంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో సాముహిక వ్రతాలు







**చారకొండ, మేజర్ న్యూస్ :** కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలో అపర భద్రాదిగా పేరుగాంచిన సిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఆలయ ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు దేరం లక్ష్మణశర్మ సాముహిక సత్యనారయణస్వామి వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో 80 మంది దంపతులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, లక్ష దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు రామలయంతో పాటు శివాలయం, ముక్కిడిపోచమ్మ ,మైసమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. సిర్సనగండ్ల గ్రామానికి చెందిన నారయణ్ రాంరెడ్డి, శ్యామలమ్మ, శ్రీకాంత్రెడ్డి, స్వాతి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ దేరం మల్లికార్జున శర్మ, ఆలయ మేనేజర్ నిరంజన్, ఆలయ అర్చకులు దేరం మురళీధర్ శర్మ, దేరం సీతయ్య శర్మ , దేరం కోదండరామ శర్మ, దేరం ఆనంద్ శర్మ ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటిలింగాల ప్రతిష్ట కోటిజన్మల పుణ్యఫలం

## - కార్తీకపౌర్ణమి వేళ కోటిలింగాల ప్రతిష్టతో పులకరించిన శివ భక్తులు







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము దగ్గర నూతనంగా నిర్మించిన ధ్యానమందిరంలో కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా కోటిలింగాల ప్రతిష్టతో భక్తులు పులకరించి పోయారు.ఆదోనికి చెందిన వీరశైవ ఆగమ పాఠశాల విద్యార్థులచే రుద్రపఠనంతో భక్తులు భక్తిశ్రద్ధలతో రుద్రహౌమం చేయగా అర్చకులు వేదమంత్రాలతో పదకొండు వేల శివలింగాలు కలిగిన శివకోటి యంత్రాలకు రుద్రపఠనంతో సంకల్ప పూజలు చేయించి భక్తుల స్వహస్తాలతో పదకొండు వేల శివలింగాలు ప్రతిష్ఠింపచేశారు. ఈసందర్భంగా వీరశైవ ఆగమ పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతు ఎన్నో జన్మల పుణ్యఫలం వలన మీకు ఈ లింగ ప్రతిష్ట చేసే భాగ్యం దక్కిందని దీని వల్ల మీ తరతరాల మీ వంశీకులందరు పుణీతులౌతారని అన్నారు. అనంతరం ఆలయకమిటి అన్నప్రసాద వితరణ చేశారు.

# అయిజ పట్టణంలో కేంద్రంలో కార్తీక పౌర్ణమి పూజ కార్యక్రమాలు





**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గుంత రామేశ్వర దేవ స్థానంలో శివపార్వతులకు భారీ సంఖ్యలో మహిళలు కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి, అమ్మ భవాని అమ్మవారికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అనగా కార్తీక మాసములో శుక్ల పక్షములో పున్నమి తిథి కలిగిన 15వ రోజు. కార్తీకమాసములో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ కార్తీక పౌర్ణమి అనేది హరి, హారులకు అత్యంత ప్రీతికరమైన మాసం. అన్ని మాసాల్లోను %ఎష్ట్ర% కార్తీక మాసానికి ఒక ప్రత్యేకత కలిగినది అని వేదాలు, పురాణాలు చెబుతున్నాయి. 'శివునికి, విష్ణువునకు ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం కావున మానవాళికి వారిద్దరిని కొలిచి తరిస్తే వారి శుభ అనుగ్రహం పొందడానికి తగిన మాసమని దీనికి ఎంతో 'ప్రాశస్త్యం' కలిగినది అని పురాణాలుతెలుపుతున్నాయి. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులూ చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం మరొక ఎత్తు. అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు, దైవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు వివరిస్తున్నాయి.

# గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలి

## - షైన్ ఏ లైఫ్ ట్రస్టు ఫౌండర్ చైర్మన్ బాధగౌని మానస





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత యువత క్రీడలలో రాణించాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని షైన్ ఏ లైఫ్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ బాధగౌని మానస అన్నారు. వనపర్తి జిల్లా పానగల్ మండలంలోని చింతకుంట గ్రామంలో సైన్ ఏ లైఫ్ ట్రస్ట్ సహకారంతో గ్రామ యువకుల ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మానస పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన తాడిపర్తి జట్టుకు రూ. 50వేల తో పాటు జ్ఞాపికలను ఆమె అందజేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని గ్రామీణ ప్రాంతాలలో యువత పట్టుదలతో చదవడంతో పాటు తమకు ఇష్టమైన క్రీడల పట్ల మక్కువను పెంపొందించుకొని అందులో రాణించేందుకు కష్టపడాలని పిలుపునిచ్చారు. పిల్లలను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉంటుందని ఆమె గుర్తు చేశారు, ప్రతి ఒక్కరిలో సేవా దృక్పథం అనేది కలిగి ఉండాలని కోరారు, ఒక చింతకుంట గ్రామంలోనే కాకుండా ఈ ప్రాంతం తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో సైతం తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఉధృతం చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని చైర్మన్ బాధగౌని మానస తెలిపారు చింతకుంట గ్రామంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు గ్రామ యువతకి ఆమె అభినందనలు తెలిపారు, కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు బాధగౌని అనూష స్థానిక నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 న మాలల సింహ గర్జన విజయవంతం చేయండి



**అమరచింత, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాల సింహగర్జనను జయప్రదం చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు మాందారి భోజరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో మాలల సింహగర్జన గోడపత్రికను విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ ఒకటిన హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మాల ఉద్యోగులు, కర్షకులు, కార్మికులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు ,డాక్టర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి సింహ గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరచింత మండల జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా విధ విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా వి. వెంకట రాములు, ప్రధాన కార్యదర్శిగా అల్లనూరు రామస్వామి, గౌరవ సలహాలు రామ్మూర్తి రాములు, కోశాధికారి వీద భార్గవ్, కార్యదర్శులుగా పి శేఖర్, రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం

### - మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు యాదవ్

### - జగత్ పల్లిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షమని బడుగు బలహీన వర్గాల అభివృద్దె లక్ష్యంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి గట్టు యాదవ్ తెలిపారు శుక్రవారం పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామనికి చెందిన రామచంద్రయ్యకు రూ: 9000. చెవ్వ కొండయ్య రూ :19500. జీ లక్ష్మమ్మకు 8 వేల రూపాయల సీఎం సహాయనిది మంజూరు కాగా ఆట్టి చెక్కులను శు క్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యం రాములు ఉప్పరి చంద్రయ్య బీ వెంకటయ్య యాదవ్ యాంట్ల రవీందర్ యాదవ్ బాలస్వామి నాయుడు హరిజన్ చంద్రయ్య చెవ్వ అశోక్ యాదవ్ హరిజన్ బాలకృష్ణయ్య. బాలస్వామి రెడ్డి తదితరులు ఉన్నారు.

## వనపర్తి ఐడిఓసిలో ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జార?ండ్‌లోని హజారీబాగ్ నుండి ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ను ప్రారంభించారు. శుక్రవారం ఈ పథకం ప్రారంభం సందర్భంగా వనపర్తి ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కు గిరిజన వసతి గృహాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఈ పథకం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం రూ.79,156 కోట్లు ఖర్చు చేయనుంది. ప్రధాని మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి , గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా, గిరిజనుల అభివృద్ధి కోసం ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ప్రారంభించినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ప్రత్యేక అధికారి డిఈఈ సత్యనందం, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ తల్లి... మా కోరికలను తీర్చు అమ్మ...

- శుక్రవారం ఆలయాలలో పోటెత్తిన భక్తులు
- గంటల తరబడి అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్న భక్తులు
- తుంగభద్రా నదిలో కార్తిక దీపాలను వెలిగించిన మహిళలు





**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో కార్తిక శుక్రవారం రోజు తెల్లవారుజామున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం సెలవు దినం కావడంతో తెలంగాణ కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తల్లి వచ్చి అమ్మవారికి స్వామివారికి తమ మొక్కులను తీర్చుకున్నారు. తెల్లవారుజామునే తుంగభద్రా నదిలో మహిళలు పెద్ద ఎత్తున నదిలో పుణ్యస్నానం ఆచరించి నదికి కార్తీకదీపం వెలిగించారు. దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం ముందు ధ్వజస్తంభం ముందు మహిళలు పెద్ద ఎత్తున కార్తిక దీపాలను వెలిగించి స్వామివారికి కామనుకున్న కోరికలు నెరవేర్చాలని స్వామివారిని దర్శించుకున్నారు. అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక జోగులాంబ దేవి అమ్మవారి శక్తి పీఠంలో శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున క్యూలైన్లో నిలబడి గంటల తరబడి నిరీక్షించి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి భక్తులు అనుకున్నా కానుకలను ఇరుముడిలను సమర్పించి కామా అనుకున్న కోరికలు నెరవేర్చాలని అమ్మవారిని భక్తులు కోరుకున్నారు. కార్తీక మాసాలలో రెండవ శుక్రవారం అయినా భక్తులు పెద్ద ఎత్తున ఆలంపూర్ తుంగభద్ర మదిలోని పుష్కర ఘాటు నందు మహిళలు పెద్ద ఎత్తున కార్తిక దీపాలను వెలిగించి నదిలో వదిలేశారు.

●ఆలయంలో ఇబ్బంది పడ్డ వాహనదారులు : జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం కార్తీకమాసం సందర్భంగా వివిధ దూర ప్రాంతాల నుంచి భక్తులు వివిధ వాహనాలలో అధిక సంఖ్యలో తరలివచ్చారు బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో పార్కింగ్ వాహనాల స్థలంలో వాహనదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది ముందు చూపుగా అధికారులు ఆలయాలకు ఇంతమంది భక్తులు వస్తారని వేల వాహనాలు వస్తాయని అంచన వేయకపోవడంతో సామాన్య భక్తులు చాలా ఇబ్బంది పడవలసి వచ్చింది. జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో సామాన్య భక్తులు ఉచిత క్యూ లైన్ లో భక్తులు అనేక ఇబ్బందులను ఎదుర్కొని అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయాల పరిసర ప్రాంతాలలో మహిళలకు కార్తిక దీపాలను వెలిగించడంలో మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

●జోగులాంబ తల్లి మా కోరికలను నెరవేర్చు అమ్మ: తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తిపీఠంగా వీరాజీలుతున్న అలంపూర్ పుణ్యక్షేత్రంలోని శ్రీ జోగులాంబ దేవి అమ్మవారిని భక్తులు దర్శించుకుని తమ కోరికలను అమ్మ జోగులాంబ తల్లి నెరవేర్చాలని భక్తులు తమ ముడుపులను అమ్మవారికి స్వామివారికి సమర్పించుకున్నారు. అలంపూర్ పుణ్యక్షేత్రంలో 18 శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో భక్తులు వివిధ దూర ప్రాంతాల నుంచి రావడంతో ఆలంపూర్ చౌరస్తా నుండి బస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరైన వసతి కల్పించలేక సామాన్య భక్తులు చాలా ఇబ్బంది పడ వలసి వచ్చింది. ముందుచూపుగా జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీసీ అధికారులు అమ్మవారి ఆలయానికి అలంపూర్ చౌరస్తా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయించాల్సి ఉండగా ఆర్టీసీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వివరించి ఆలయాలకు వచ్చే సామాన్య భక్తులకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయకుండా చాలా నిర్లక్ష్య ధోరణి వహించారని ఆలయాలకు వచ్చే భక్తులు ఆర్టిసి అధికారులపై మండిపడ్డారు. ప్రైవేట్ వాహన దారులు మాత్రం అలంపూర్ చౌరస్తా నుండి సామాన్య భక్తులను దోచేస్తున్నారని భక్తులు ఆర్టీసీ అధికారులపై ప్రైవేటు వాహనదారులపై మండిపడుతున్నారు.

# సాయి శ్వేత హాస్పిటల్‌లో నాణ్యమైన వైద్య సేవలు

### - ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం. గౌతమ్ కుమార్ రెడ్డి






**పాలమూరు మేజర్ న్యూస్ :** సాయి శ్వేత హాస్పిటల్ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం.గౌతమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి సూర్య దినపత్రిక ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో 2006లో ఎం బీబీఎస్ పూర్తి చేశారు. 2017 నుంచి 18 వరకు ఎస్వీఎస్ ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్ పూర్తి చేసుకున్నారు. మహబూబ్నగర్ పట్టణంలోని శెట్టి కాంప్లెక్స్ 2019 జూలై 8 ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 1200 మందికి పైగా వివిధ రకాల ఆర్థోపెడిక్ ఆపరేషన్లు చేసినట్టు తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ నుండే గాక కర్ణాటక సరిహద్దు ప్రాంతం ప్రజలు కూడా తమ ఆసుపత్రిలో చికిత్సలు పొందినట్టు తెలిపారు. వృద్ధులే గాక 35 ఏళ్ల వయసు వారు సైతం కీళ్ల నొప్పులు బారిన పడుతున్నారని తెలిపారు. ఎముకల సమస్యతో బాధపడేవారు వైద్యులను సంప్రదించకుండా ఎట్టి పరిస్థితుల్లో టాబ్లెట్లు వేసుకోరాదని తెలిపారు. శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు, పౌష్టికాహార లోపం వంటి కారణాలతో వెన్నెముక,మోకాళ్ళ నొప్పులు వస్తుంటాయన్నారు. ఇన్ఫెక్షన్ వల్ల పిల్లలు కూడా మోకాళ్ళ నొప్పులు, వాపులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. స్కానింగ్ ఇతర పరీక్షలు చేశాక వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. తమ దగ్గర అధునాతమైన పద్ధతిలో ఎముకలు, కీళ్ల శాస్త్ర చికిత్స, నరాలు వెన్నెముక శాస్త్ర చికిత్సలు అందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్య సేవలు అందించేదంగాను వైద్యులను ఏర్పాటు చేశామని, ముఖ్యంగా జనరల్ ఫిజీషియన్, లాప్రోస్కోపిక్ సర్జరీ, కిడ్నీ సంబంధిత వ్యాధులకు కూడా చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. తక్కువ ఖర్చుతోనే అన్ని రకాల వైద్య సేవలకు అనుభవజ్ఞులైన డాక్టర్లతో వైద్య సేవలు అందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉంటామని, ఆరోగ్యశ్రీ సేవలు చూస్తున్నామని ప్రజలంతా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆంజనేయ స్వామివారి జాతర మహోత్సవం





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని లోకుర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి జాతర మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.అనంతరం భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జల్ది బిందె ఊరేగింపుగా తీసుకు వచ్చి స్వామి వారికి అభిషేకం చేశారు.అదేవిధంగా స్వామి వారికి ఆకుల పూజ చేసి,తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులు స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తరువాత రెట్టపట్ల కార్యక్రమం నిర్వహించిన తదుపరి భజన కార్యక్రమం తో స్వామి వారికి ముగింపు సేవ నిర్వహించారు.ఇట్టి ఉత్సవాలలో గ్రామ పెద్దలు ,యువకులు ,నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయాల ధ్వజస్తంభం కొరకు 51,000 ఇచ్చిన చిట్టెం మాధవరెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, నారాయణపేట శాసనసభ్యురాలు చిట్టెంపర్ణిక రెడ్డి సహకారంతో ధన్వాడ మండల కేంద్రంలోని ధరంభాయ్ మఠం దగ్గర గల ఆం జనేయ స్వామి దేవాలయానికి ధ్వజస్తంభం కొరకు చిట్టెం మాధవ రెడ్డి గారు 51000 ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దేవాలయం కమిటీ సభ్యులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులని అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ మరియు జానంపేట గ్రామాలలోని లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు నేరుగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది. సీఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులు వెంకటాపూర్ సందీప్, జానంపేట గ్రామ వెంకటేష్, ఆంజనేయులు కు చెక్కులు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని,ప్రజా పాలనలో ప్రజల వద్దకే పాలనను నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మరియు మాకు సహకరించిన మేఘా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, ఎండి ఉమర్, మరియు వెంకటాపూర్ కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్, బోయ సాయన్న, వెంకటస్వామి,ధర్ముడు, దేవన్న, చిన్న మరియు జానంపేట గ్రామ నాయకులు చిన్న కురుమన్న, జగన్నాథ్ రెడ్డి, బాలు రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, కథాల్, బాలస్వామి, తెలుగు శాంతయ్య, చిన్న చింతలయ్య, తెలుగు మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన వ్యక్తి అనుమానాస్పద మృతి





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో కనిపించకుండా వ్యక్తి గొల్లపల్లి గ్రామ మొగుళ్ల చెరువులో పడి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గొల్లపల్లి గ్రామానికి చెందిన బంకల ఎల్లస్వామి (45)గా గుర్తించారు. ఆయనకు భార్య రాజమ్మ, కొడుకు, కుమార్తె ఉన్నారు. గత వారంలొ ఇంటి నుంచి పొలం పనులకు వెళుతూ క్రమంలో భార్య భర్త లు ఇద్దరు కుటుంబ విషయమై గొడవపడ్డారు. ఆ రోజు నుంచి ఎల్లస్వామి ఇంటికి రాకపోవడం తో తన భర్త కోసం రాజమ్మ, కుటుంబ సభ్యులు చట్టు పక్కల గ్రామాలలో, బంధువులలో విచారణ చేసినా ఆచూకీ లేకపోవడంతో తన భర్త కనిపించడంలేదంటూ రాజమ్మ గురువారం స్థానిక రేవల్లి పోలీస్ స్టేషన్లో భార్య ఫిర్యాదు చేసింది. కాగా శుక్రవారం ఉదయం గొల్లపల్లి గ్రామంలోని మొగుళ్ల చెరువులో ఉన్న కలజు బావిలో ఒక మృతదేహం తేలుతూ కనిపించడంతో, కుటుంబ సభ్యులు చూసి అది ఎల్లస్వామి మృతదేహం అని గుర్తించారు.విషయం తెలిసిన పోలీస్లు శవాన్ని పోస్ట్ మార్టం కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,అనుమానస్పదా మృతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు.

# జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించిన మాజీ సర్పంచ్ జయంతి శంకర్ నాయక్

**- ఉద్యోగంలోనూ ప్రజాసేవకు అంకితమవుతానని వెల్లడి - గిరిజన ఆడ బిడ్డకు అభినందనల వెల్లువ**







**పెద్దమందడి మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్సరాలు పాటు సర్పంచ్ హోదాలో తండా వాసులకు అందుబాటులో ఉండి విశిష్ట సేవలు అందించిన పామిరెడ్డిపల్లి ముందరి తండా సర్పంచ్ మెగావత్ జయంతి శంకర్ నాయక్ ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టనున్నారు.. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ నియామక ఫలితాల్లో జయంతి ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించింది.. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాటు తనకు జన్మనిచ్చిన తాండాకు సేవలందించానని ఉద్యోగ జీవితంలో కూడా ప్రజాసేవకు అంకితమై పేద ప్రజల అభివృద్ధె ధ్యేయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు వేరే విధంగా ఉద్యోగంలో విధులు నిర్వహిస్తానని ఆమె తెలిపారు.. బీటెక్ పూర్తి చేసిన జయంతి ఇటీవల జేఎన్టీయూలో ఎంటెక్ సీటు సంపాదించింది.. తల్లిదండ్రులు మెగావత్ పరశురాం. గోరి ఆశ సాధనకు కృషి చేస్తానన్నారు భర్త శంకర్ నాయక్ ఆంధ్ర బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ హోదాలో విధులు నిర్వహిస్తున్నాడు. ఉన్నత చదువులు చదివి ప్రజా సేవలో చురుకుగా పాల్గొనే జయంతి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పై వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి గిరిజన సంఘాల నాయకులు. పెద్దమందడి మండలం తో పాటు వనపర్తి నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ జయంతికి అభినందనలు తెలిపారు

# అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య జయంతి వేడుకలు

**- పేదల వైద్యునిగా విశేష సేవలు అందించారని కొనియాడిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేదల పెన్నిధి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బాలకిష్టయ్య జయంతిని, వర్ధంతిని ప్రతి సంవత్సరం ఆయన అభిమానులు ఘనంగా జరుపుకుంటారు. కానీ ఈ సంవత్సరం ఆయన శత జయంతి ఇంకా ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు ఉదయం ముందుగా డాక్టర్ బాలకృష్ణయ్య చౌక్ (కమాన్ చౌరస్తా)లో ఆయన కుటుంబ సభ్యులు అభిమానులు అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు ఘనంగా పూజలు చేసి పూలమాలలతో నివాళులు అర్పించిన తర్వాత స్థానిక ఏరియా హాస్పిటల్ లో కూడా పూజలు చేసి ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, ఒకప్పుడు ఏ రోగమైన చేతిని పట్టుకొని చూసి వెంటనే నయం చేసే డాక్టర్ గా, బీదలకు ఉచితంగా చూచే డాక్టర్ గా పేరు తెచ్చుకుని ప్రజా డాక్టర్ గా నిలిచిపోయిన డాక్టర్ బాలకృష్ణయ్య లాంటి డాక్టర్ మళ్ళీ రాడని ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణయ్య కుమారుడు డాక్టర్ భూపేష్, చిన్న కుమార్తె, అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు, ఆయన సన్నిహితులు, అభిమానులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు





**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ఆదేశాల మేరకు ,ఈ నెల 13 నుండి 22 వరకు తెలంగాణ 43వ జూనియర్ జాతీయ ఖో ఖో శిక్షణ శిబిరం,తెలంగాణ జాతీయ స్థాయికి ఎంపికైన బాల బాలికల జట్లు ,18 సంవత్సరాల లోపు బాల బాలికలకు మండల పరిధిలోని కర్ని గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ శిబిరాన్ని కర్ని పాఠశాల యన్ఐయస్ ఖో ఖో,పిడి బి.రూప ఇంచార్జ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయము 6 గంటల నుండి 8:30 గంటల వరకు సాయంకాలము 3.30 గంటల వరకు 20 మంది బాలికలు 20 మంది బాలురు 40 మంది జాతీయస్థాయి ఖో ఖో క్రీడలకు ఎంపికైన బాలబాలికలకు మెరుగైన శిక్షణ ఖో ఖో అకాడమీ కోచులు రంజిత్, సతీష్ ద్వారా ఇవ్వడము జరుగుతుంది. శుక్రవారం మక్తల్ యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఖో ఖో ఉపాధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం శిక్షణ శిబిరాన్ని సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని అభినందించి, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే రెండు శాతం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, క్రీడాకారులందరూ మెరుగైన శిక్షణ పొంది జాతీయస్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టను పెంచాలని , చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు .శిక్షణ శిబిరం ఇంచార్జ్ పిడి బి. రూప మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న జాతీయస్థాయి 40 మంది బాలబాలికలు ఈనెల 25 నుండి 29 వరకు ఉత్తర ప్రదేశ్ మీరట్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని ఆమె తెలుపుతూ, ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న 40 మంది క్రీడాకారులకు ట్రాక్ షూస్, ప్లేయింగ్ కిట్స్ ,షూస్, అప్ అండ్ డౌన్ రైలు చార్జీలు, పది రోజులు క్రీడాకారులకు పౌష్టిక ఆహారము కొరకు మొత్తం ఖర్చు శిక్షణ శిబిరానికి రెండు లక్షల ఖర్చు అవుతున్నాయని ,శిక్షణ శిబిరం నిర్వాహకులు ఖర్చు భరించాలని బి .రూప తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, ఖో ఖో ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,ఇంచార్జ్ పిడి బి. రూప ,కోచులు రంజిత్ ,సతీష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## లక్ష దీపోత్సవ కార్యక్రమం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అల్లాడి భాగ్యమ్మ శివాలయంలో లక్ష వత్తులతో దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా సాంప్రదాయబద్ధంగా పెద్ద మొత్తంలో మహిళలు పాల్గొని దీపాలు ముట్టించారు అంతకుముందుకు గణపతి పూజ శివుడికి అభిషేకం కార్యక్రమం నిర్వహించారు పూజలో రమ దంపతులు రమేష్ శెట్టి దంపతులు పూజ లో కూర్చున్నారు పూజార్లు గంటా మఠం గిరిజ శంకర్ శివ చరణ్‌లో ఉన్నారు

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా మలాద్ వెస్ట్ కాంగ్రెస్ పార్టీ %మీూా% అభ్యర్థి అస్లాం శేక్ తో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. తెలంగాణలో అమలవుతున్న పథకాలను చూసి మహారాష్ట్ర ప్రజలు ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కడతారన్నారు. రోజురోజుకీ ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అస్లాం షేక్ గెలవబోతున్నారని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.

## ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ట్రాఫిక్ పోలీస్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఆంజనేయులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# 17,18 తేదీల్లో గ్రూప్ - 3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు

### - కలెక్టర్ విజయేందిర బోయి - జిల్లాలో 52 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

### - 19465 మంది అభ్యర్థులు పరీక్ష కు హాజరు - డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ -1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ అబిలిటీ,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్- 2 హిస్టరీ,పాలిటీ అండ్ సొసైటీ పరీక్షఉంటుందనితెలిపారు. ఉదయం పరీక్షకు ఉదయం 9.30 గంటలకు,మధ్యాహ్నం పరీక్షకు మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్ లు మూసి వేయనున్నట్లు తెలిపారు. 18 న పేపర్ -3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష కేంద్రం మూసి వేయనున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్, దేవరకద్ర 52 పరీక్షా కేంద్రాల్లో 19,465 అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా నిర్వహణకు ఇద్దరు రీజియనల్ కో ఆర్డినేటర్లు,రీజియనల్ కో ఆర్డినేటర్ -1, ఐదు రూట్ లు,25 సెంటర్ లు, రీజియనల్ కో- ఆర్డినేటర్ -2 ఐదు రూట్ లు 27 సెంటర్ లు పర్యవేక్షణ చేస్తారన్నారు. 52 మంది డిపార్టుమెంటల్ అధికారులు,10 మంది జాయింట్ రూట్ అధికారులు,10 ఫ్లయింగ్ స్క్వాడ్ లు,224 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు,పోలీస్ నోడల్ అధికారులు ఇద్దరిని నియమించమన్నారు. పరీక్షా కేంద్రాలు గా గుర్తించిన విద్యా సంస్థలకు ప్రభుత్వం ఈ నెల 17,18 తేదీల్లో సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. అభ్యర్థులకు సూచనలు: అభ్యర్థులు తప్పనిసరిగా మొదటి పేపర్ పరీక్షా సెషన్ కోసం డౌన్‌లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్‌లకు ఉపయోగించాలని, తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు తప్పనిసరిగా హాల్ టిక్కెట్‌ను భద్రపరచాలని సూచించారు. అవసరమైనప్పుడు హాల్ టికెట్ ను సమర్పించాలి. (%అ%) బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్నులు (%అఅ%) ఫోటో అతికించిన హాల్ టికెట్ (%అఅఅ%) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో %×అ% కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకు రావాలి. పరీక్షకు కనీసం ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పీక్ అవర్స్‌లో పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి పట్టే సమయాన్ని అంచనా వేయాలని, పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవడానికి పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన లోకేషన్ ను కూడా తెలుసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రం మార్పు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడదని పేర్కొన్నారు. కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, మ్యాథమెటికల్ టేబుల్‌లు, లాగ్ బుక్‌లు, లాగ్ టేబుల్‌లు, వాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, జోలాస్, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లను తీసుకువెళ్ళడానికి అనుమతి లేదు. ఆభరణాలు (మంగళసూత్రాలు, బ్యాంగిల్స్ మరియు సంబంధిత వస్తువులు మినహా) ఏదైనా ఇతర గాడ్జెట్‌లు/ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు లేదా రికార్డింగ్ పరికరాలు వారి శరీరం లేదా పాకెట్‌లపై కలిగి ఉండటం వలన పరీక్ష/పరీక్షలకు వారి అభ్యర్థిత్వం చెల్లుబాటు కాకుండా పోతుందని తెలిపారు. అభ్యర్థి పాద రక్షలు(చెప్పులు) మాత్రమే ధరించాలని, షూలు ధరించకూడదు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి గది/నిల్వ సౌకర్యం కల్పించడం జరుగదు. మోడల్ %ూవీ=% సమాధాన పత్రాలు %ు+ూాజ% వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకుని బబ్లింగ్ కరెక్ట్ గా చేయడం అభ్యాసం చేయాలి. ఓఎంఆర్ జవాబు పత్రం / ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌లో ఏదైనా వివరాలను పూరించే ముందు అభ్యర్థి వాటిపై ముద్రించిన సూచనలు నిశితంగా చదివి పాటించాలి. పిడబ్ల్యుడి అభ్యర్థులు తమ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో స్క్రైబ్/పరిహార సమయం లేదా రెండింటినీ క్లెయిమ్ చేసిన వారి హాల్ టిక్కెట్‌పై వారు స్క్రైబ్ మరియు లేదా పరిహార సమయానికి అర్హులని ముద్రించడం జరిగింది. స్క్రైబ్ , పరిహార సమయాన్ని క్లెయిమ్ చేయడానికి పరీక్ష రోజున చీఫ్ సూపరింటెండెంట్ కు వారు తప్పనిసరిగా సదరం సర్టిఫికేట్ని చూపించాలన్నారు.

## మహారాష్ట్రలో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మల్లు రవి, మెగా రెడ్డి





**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** మహారాష్ట్రలో జరగబోయే ఎన్నికల ప్రచారంలో భాగంగా నేరు తాలూకాలో శనివారం జరగబోయే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగసభ ఏర్పాట్లను మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రముఖుల హెలికాప్టర్ లు ల్యాండింగ్ అయ్యే హెలిప్యాడ్ స్థలంను శుక్రవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మరియు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరిశీలించడం జరిగింది. అదేవిధంగా అక్కడి పోలీస్ అధికారులతో పోలీస్ బందోబస్తు గురించి మరియు బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని వారు తెలియజేశారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో ఖిల్లఘనపూర్ సింగల్ విండో డైరెక్టర్ సాయిచరణ్ రెడ్డి, శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరిరాజు. మరియు కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తిక పౌర్ణమి దీపారాధన పూజలు





**లింగాల, మేజర్ న్యూస్** :మండల కేంద్రమైన లింగాలలోని ఎంతో ప్రశస్థి గల హనుమాన్ దేవాలయంలో కార్తీక మాసం దీపారాధన పూజలు సాంప్రదాయ రీతిలో ఘనంగా జరుగుతున్నాయి. కార్తీక మాసం అత్యంత ప్రాధాన్యత గల కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక దీపారాధన ప్రదర్శనలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రశస్థి గల శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఉసిరి చెట్టు కింద సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని పూజారి రామాచార్యులు మంత్రం మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి రామాచార్యులు మాట్లాడుతూ. పవిత్రమైన కార్తిక మాసం పురస్కరించుకొని భక్తులు ఉదయం, సాయంత్రం వేళలో హనుమాన్ మార్కండేయ ఆలయాలలో దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు మహిళలు, చిన్నారులు, భక్తులు ఆలయంలో దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని శివునికి అభిషేకాలు, అర్చనలు, ఆకాశ దీపోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు రాత్రివేళలో హనుమాన్ ఆలయంలో భక్తులు ఆకు పూజ కార్యక్రమం, భజన పరుల భక్తి గీతాలాపన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం కోదండరామ స్వామి ఆలయ సమీపంలోని చెరువులో మహిళలు,భక్తులు కార్తీక పౌర్ణమి తెప్పోత్సవంలో ప్రమిదలను వదిలారు.

## అక్రమంగా తరలిస్తున్న 600 కేజీల

### - నల్లబెల్లం, 50 కేజీల అలాం పట్టివేత

### - ఎక్సైజ్ సిఐ రాజ్యలక్ష్మి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** అక్రమ నాటు సారా తయారు చేయడానికి తీసుకు వెళ్తున్న నల్ల బెల్లం, అలాములను పక్కా సమాచారంతో శుక్రవారం టాప్ ఫోర్స్, ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి ఆదేశాల మేరకు జిల్లా, మండల ఎక్సైజ్ శాఖ అధికారులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి బ్యాగులలో 600కేజీల నల్లబెల్లం స్వాధీనం చేసుకోవడంతోపాటు,నాటు సారా తయారీకి వాడే 50 కిలోల అలాంను ఎక్సైజ్ సీఐ రాజ్యలక్ష్మి తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం టి ఎస్31 టి ఏ 7276 నంబర్ గల టాటా ఏంట్రా పికప్ టవాచ్ వాహనంలో ప్రతాప్ సుధాకర్ అనే వ్యక్తులు పెద్దకొత్తపల్లి మండల కేంద్రం నుండి తరలిస్తుండగా తెలకపల్లి మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో టాప్ ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేయగా బ్యాగులలో600 కేజీల నల్ల బెల్లం, 50 కిలోల అలాం లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎక్సైజ్ తో పాటు ఎక్సైజ్ సీఐ రాజ్యలక్ష్మి ఎక్సైజ్ ఎస్సై అరుణ కానిస్టేబుల్ లు రాఘవేందర్, రవీందర్ గౌడ్ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## అరెస్టులతో భయపెట్ట లేరు

### - పేట బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన బిజెపి నాయకులను భయపెట్టలేదని నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ప్రకటనలో తెలిపారు. పాలమూరు ఎంపి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణను లగచర్ల వెళుతుండగా పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు.జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు ,ఎంపిగా తన పార్లమెంట్ పరిధిలో పర్యటించేందుకు వెళుతుంటే ఏ అధికారంతో అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు.దీనికి ప్రభుత్వం బాధ్యత వహిం చాలనీ డిమాండ్ చేశారు.ఒక ఎంపిగా పార్లమెంట్ పరిధిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుకునే హక్కు ఎంపికి ఉందన్నారు.కానీ రాష్ట్ర పోలీసులు నిబంధ నలకు విరుద్ధంగా ఎంపిని అరెస్టు చేయడం ఎక్కడికక్కడ బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అన్నారు. నియంతృత్వ పాలన చాలా రోజులు సాగదని దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## శ్రీశైల పుణ్యక్షేత్రంలో ఉచిత వైద్యశిబిరం




**చారకొండ, మేజర్ న్యూస్ :** కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు చిలివేరు శ్రీనివాసులు శుక్రవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చిలివేరు మల్లప్ప, మల్లమ్మ జ్ఞాపకార్థం శ్రీశైలం పుణ్యక్షేత్రాని వచ్చే భక్తులకు ఉచితం గా వైద్య శిభిరం ఏర్పాటు చేసి మందులు ఇవ్వడం జరిగిందని గ్రామీణ డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు అన్నారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో గత 15 ఏళ్ల నుంచి ఉచిత శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాశినాథ్, సూర్యనారయణ, డాక్టర్ చిలివేరు సత్యం, శ్రీధర్, చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణ గోవిందరాజు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ సర్కిల్ నుండి 9 మందికి ఉద్యోగాలు

**పాలమూరు మేజర్ న్యూస్ :** గురువారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ -4 ఫలితాలలో మహబూబ్నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ కు చెందిన 9 మంది ఉద్యోగాలు సాధించారని ఎస్సీ డి డి కే. సుదర్శన్ తెలిపారు. శుక్రవారం ఉద్యోగం సాధించిన వారిని స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తో కలిసి సన్మానించారు. స్టడీ సర్కిల్లో చదువుకున్న వారు అత్యధిక మంది ఉద్యోగాలు సాధించడం అభినందనీయం అన్నారు.గత నెలలో ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లోనూ 14 టీచర్ జాబ్స్ కొట్టారని చెప్పారు. గత రెండు సంవత్సరాలలో మొత్తం 75 ఉద్యోగాలు సాధించారని వారు తెలిపారు.

# భక్తితో శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించిన భక్తజనం

### - శ్రీ కురుమతి కొండకు పోటెత్తిన భక్తులు - జాతర రహదారులు యాత్రికులతో కిటకిట







**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు.శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుంచే కాకుండా పట్టణ, పల్లె ప్రాంతాల నుంచి ఆటోలు, ట్రాక్టర్, ద్విచక్ర వాహనాలలో శ్రీ కురుమతి కొండకు ఉదయాన్నే చేరుకున్నారు .కొండ దిగువన ప్రధాన మెట్లపై కార్తీక దీపాలను వెలిగించి భక్తులు పరవశించిపోయారు.శ్రీ కురుమతి వాసా..గోవిందా నామస్మరణతో కాంచన గుహ పులకరించింది.కొండ దిగువ నుంచి ప్రధాన మెట్లపై క్యూలైన్లలో బారులు తీరి స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.స్వామి వారి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.కొత్త మట్టి కుండ లో పచ్చిపులుసు పరమాన్నంతో దాసంగాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.జాతరలో భక్తుల రద్దీ ప్రాంతంలో భక్తుల సెల్ ఫోన్లు పోవడంతో భక్తులు పోలీసులను ఆశ్రయించారు.తమ విలువైన వస్తువులను భక్తులు భద్రంగా ఉంచుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. జాతర రహదారులు యాత్రికులతో కిటకిట శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం జాతర మైదానంలోని వివిధ దుకాణాలలో యాత్రికుల కొనుగోళ్లతో రద్దీగా మారాయి.మిఠాయి దుకాణాలు ,ఫ్యాన్సీ దుకాణాల వద్ద మహిళా యాత్రికల కొనుగోళ్లతో కిటకిటలాడాయి .గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తమ ఆడపడుచులకు మట్టి గాజులు వేయించడం ఆనవాయితీ దీంతో మట్టి గాజుల దుకాణాలు మహిళ యాత్రికులతో సందడిగా మారాయి.

## నవంబర్ 18న బీసీ కమిషన్ చైర్మన్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో పర్యటన

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బి నిరంజన్ నేతృత్వంలో నవంబర్ 18వ తేదీన మహబూబ్ నగర్ కలెక్టరేట్లు సమావేశం కానున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్ నిరంజన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు నవంబర్ 18వ తేదీ సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్.సి / ఎస్.టి / బి.సి / మైనారిటీ / సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక విశ్లేషణ పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్ధనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి 6 సెట్లను మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బూతు స్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలి : బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగి శెట్టి నాగరాజు

**లింగాల,మేజర్ న్యూస్:** బిజెపి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలని లింగాల బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు సూచించారు. శుక్రవారం లింగాలలోని భారతీయ జనతా పార్టీ మండల సంస్థ గత ఎన్నికల కార్యాచరణ కార్యాలయంలో మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని అన్నారు. బిజెపి పటిష్టత కోసం కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇందుకోసం ప్రతి బూతులో 100 సభ్యత్వాలను పూర్తి చేసి బూత్ కమిటీలను నియమించాలని శక్తి కేంద్రం ఇన్చార్జిలను సూచించారు. బూత్ కమిటీ ద్వారానే ప్రజలకు బిజెపి చేరువవుతుంది కాబట్టి ప్రతి గ్రామంలో బూత్ కమిటీ వేసే విదంగా కృషి చేయాలనీ శక్తికేంద్రం ఇంచార్జులకు అయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాసులు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు నవీన్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోమాల్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల్ గ్రామంలో నిన్న శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యన్మన్ గండ్ల ఆధ్వర్యంలో రైతుల నుంచి నేరుగా ధాన్యాన్ని సేకరించే,కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి, ఏఈఓ మానస, సీఈవో హన్మంతు,పోమాల్ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,నవాజ్ రెడ్డి వెంకటేష్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,వాసు యాదవ్,శ్రీహరి,రాజశేఖర్,ప్రేమ్ చంద్,సిర్ప సత్యం పోమాల్ గ్రామం నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757